## గ్రూప్-2 పరీక్షల

# పద్ధతిలో మార్పులు

- ఆబ్జెక్టివ్ పద్ధతిలో నిర్వహణ
- గెజిటెడ్, నాన్-గెజిటెడ్ పోస్టులకూ వర్తింపు
- భర్తీ ప్రక్రియలో ఏపీపీఎస్సీ మార్పులు

హైదరాబాద్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ పరిధిలోని గ్రూప్-సి, కొన్ని గ్రూప్-బి కేటగిరీ, తత్సంబంధ పోస్టుల రిక్రూట్‌మెంట్లకు ఇంటర్వ్యూలను ఎత్తివేసిన తరుణంలో.. ఏపీ ప్రభుత్వం పలు కేటగిరీ పరీక్షల స్కీమ్‌లలో మార్పులు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) చేపట్టే పలు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ల పరీక్షల స్కీమ్‌లలో మార్పులు జరిగాయి. ఇందులో గ్రూప్-2 సర్వీసెస్‌తో పాటు తాజాగా విడుదల చేసిన జీవో.ఎం.ఎస్.నెం. 141లో పేర్కొన్న అనెగ్జర్-4లో కవర్ కాని నాన్ గెజిటెడ్ కేటగిరీలు, అనెగ్జర్-3లో కవర్ కాని గెజిటెడ్ కేటగిరీ పోస్టులకు పరీక్షల పద్ధతిని సవరిస్తూ ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అజేయకల్లాం గురువారం ఉత్తర్వులు జారీచేశారు. వీటి ప్రకారం ఆయా కేటగిరీల్లోని పోస్టుల భర్తీకి ఆబ్జెక్టివ్ పద్ధతిలో మాత్రమే పరీక్షలు నిర్వహిస్తారు. వీటికి ఇంటర్వ్యూలు ఉండవు.

**గ్రూప్-1 (బి) సర్వీసెస్ రిక్రూట్‌మెంట్లకు**

| సబ్జెక్టు | మార్కులు |
|---|---|
| స్క్రీనింగ్ టెస్ట్ | 150 |
| మెయిన్ పేపర్-1 జనరల్ స్టడీస్ | 150 |
| పేపర్-2<br>1.ఏపీ సోషల్ హిస్టరీ, వివిధ సామాజిక, సాంస్కృతిక ఉద్యమాలు<br>2.రాజ్యాంగంపై ముఖ్యమైన అవగాహన | 150 |
| పేపర్-3<br>భారత్‌లో ప్లానింగ్, ఆర్థిక వ్యవస్థ, సమకాలిన సమస్యలు, మరియు గ్రామీణ సమాజంలో అభివృద్ధి..ఏపీకి ప్రత్యేక ప్రాధాన్యం | 150 |
| మొత్తం | 450 |

**నాన్ గెజిటెడ్ కేటగిరి (అనెగ్జర్-4లో కవర్ కాని)పోస్టులకు:**

| సబ్జెక్టు | | మార్కులు |
|---|---|---|
| పేపర్-1 | జనరల్ స్టడీస్ | 150 |
| పేపర్-2 | సంబంధిత సబ్జెక్ట్ | 150 |
| మొత్తం | | 300 |

**ఇతర గెజిటెడ్ కేటగిరీ (అనెగ్జర్-3లో కవర్ కాని) పోస్టులు:**

| సబ్జెక్టు | మార్కులు | |
|---|---|---|
| పేపర్-1 | జనరల్ స్టడీస్ | 150 |
| పేపర్-2 | సంబంధిత సబ్జెక్ట్ | 300 |
| (అవసరమనుకుంటే కమిషన్ 150 మార్కుల చొప్పున రెండు పేపర్లుగా నిర్దేశించవచ్చు) | | |
| మొత్తం | | 450 |